www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక


హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :01 | గురువారం | 03 అక్టోబర్ 2024




Published from : Hyderabad,Sanagareddy,Warangal,Nalgonda,Nizamabad,Kammam

పేజీలు :06 వేల :05







## బాపూజీకి ఘన నివాళి

- మహాత్ముడికి రాజ్ ఘాట్ వద్ద నివాళులు అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని, రాహుల్
- బాపూఘాట్ వద్ద గవర్నర్, సీఎం నివాళి

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాహుల్ ఆయనకు నివాళులర్పించారు. బుధవారం ఢిల్లీలోని గాంధీ స్మారకం రాజట్ వద్దకు వెళ్లి మహాత్ముడికి అంజలి ఘటించారు. అంతకుముందు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రధాని ఆయనకు నివాళులర్పించారు. సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాల తోనే బాపూజీ జీవితం గడిచింది. ఆయన ఆదర్శా లు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిని ఇస్తాయని గాంధీజీని గుర్తుచేసుకున్నారు.

**బాపుఘాట్ వద్ద గవర్నర్, సీఎం నివాళులు**

గాంధీ జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. సామాన్యుల నుంచి ప్రముఖుల వరకు దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానీయుడిని స్మరించుకున్నారు. జాతిపిత చూపిన మార్గంలో నడవాలని ప్రముఖులు ఆకాంక్షించారు. బాపుఘాట్ వద్ద తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు పుష్పాంజలి ఘటించారు. మంత్రులు, నాయకులు మహాత్ముడికి నివాళు లర్పించారు.

**- న్యూఢిల్లీ/హైదరాబాద్( మెతుకు సీమ న్యూస్):**



## వ్యక్తి గత జీవితాలను రాజకీయాల్లోకి లాగొద్దు

- కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టిన సబితా ఇంద్రారెడ్డి
- వ్యక్తిగత ఆరోపణలు సరికాదన్న మాజీ మంత్రి



హైదరాబాద్,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తప్పుబట్టారు. కేటీఆర్‌పై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సురేఖమ్మా, మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకోవడంలో ఉంటుంది, కేటీఆర్ గురించి మీరు మాట్లాడింది ఆక్షేపణీయమని పేర్కొన్నారు. రాజకీయాల్లో వ్యక్తిగ మిగతా 2 లో..

## సమంత, నాగచైతన్య విడిపోవడానికి కేటీఆర్ కారణం


- హీరోయిన్లకు డ్రగ్స్ అలవాటు చేసింది కేటీఆరే అన్న సురేఖ
- కేటీఆర్ కు తల్లి, అక్క, చెల్లెలు లేరా? అని ప్రశ్న
- దుబాయ్ నుంచి తనపై అసభ్యకర పోస్టులు పెడుతున్నారని మండిపాటు

హైదరాబాద్,డెస్క్ ,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఉద్దేశించి తెలంగాణ మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. హీరోయిన్ల జీవితాలతో ఆడుకోవడం కేటీఆర్ కు అలవాటేనని ఆమె అన్నారు. కేటీఆర్ డ్రగ్స్ కు అలవాటు పడ్డారని... హీరోయిన్లకు డ్రగ్స్ అలవాటు మిగతా 2 లో..



## రాజకీయాల్లోకి మమ్మల్ని ఎందుకు లాగుతున్నారు?

- మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు సరికాదన్న నాగార్జున
- సరైన సాక్ష్యాధారాలు లేకుండా మాట్లాడటం తగదన్న ప్రకాశ్ రాజ్



హైదరాబాద్,డెస్క్ ,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : టాలీవుడ్ హీరోయిన్లు, ముఖ్యంగా నాగచైతన్య– సమంత విడాకులకు సంబంధించి మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. దీనిపై పలువురు సినీ ప్రముఖులు స్పందిస్తున్నారు. ఇప్పటికే ప్రకాశ్ రాజ్ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా అక్కినేని నాగార్జన మంత్రి వ్యాఖ్యలపై

## కొండా సురేఖను రెచ్చగొట్టి మీరే తన్నించుకున్నారు

- కొండా సురేఖతో కొట్లాడటం అంత సులభం కాదన్న జగ్గారెడ్డి
- సోషల్ మీడియాను కంట్రోల్ చేయకపోవడం బీఆర్ఎస్ తప్పేనని వ్యాఖ్య
- కొండా సురేఖ విషయంలో పుండు మీద కారం చల్లినట్లు కేటీఆర్ మాట్లాడారని విమర్శ

హైదరాబాద్,డెస్క్ ,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : ఇంట్లో ఉన్న కొండా సురేఖను రెచ్చగొట్టి మీరే తన్నించుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. కొండా సురేఖతో కొట్లాడటం అంత సులభం కాదన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ విషయంలో పదేళ్ల ప్రభుత్వంలో ఉన్న కేసీఆర్ పెద్దరికంగా వ్యవహరించాల్సి ఉండాల్సిందని అన్నారు. పార్టీకి చెందిన సోషల్ మీడియాను కంట్రోల్ చేయకపోవడం తప్పే అన్నారు.ఆ తర్వాత పుండు మీద కారం చల్లినట్లు కేటీఆర్ మాట్లాడారని విమర్శించారు. అసలే మంత్రి (కొండా సురేఖ) ఫైర్ బ్రాండ్.. ఆమెను ఏమీ అనకుంటే ఎవరినీ ఏమీ అనబోరని పేర్కొన్నారు. ఈ విషయం తెలిసి కూడా ఆమె జోలికి ఎందుకు వెళుతున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు కొంచెం కూడా పరిజ్ఞానం లేకపోవడం బాధాకరమన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు పదేళ్లు రాజభోగాలు అనుభవించారన్నారు. మిగతా 2 లో..



## హైడ్రా వాటినే కూల్చివేస్తోంది - పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని నిర్మాణాలనే కూల్చివేస్తోందని వెల్లడి
- బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు 800 చెరువులను కబ్జా చేశారని ఆరోపణ
- రాహుల్ గాంధీకి, హైడ్రాకు సంబంధం లేదన్న పీసీసీ చీఫ్



హైదరాబాద్,డెస్క్ ,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని నిర్మాణాలనే హైడ్రా కూల్చివేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 800 చెరువులను కబ్జా చేశారని ఆరోపించారు. అందుకే వారు హైడ్రా కూల్చివేతలకు భయపడుతున్నారన్నారు.అసలు రాహుల్ గాంధీకి, హైడ్రాకు సంబంధం ఏమిటి? అని నిలదీశారు. ఇంకా డీపీఆర్ రూపొందించని ప్రాజెక్టులో అవినీతి ఎలా జరుగుతుందో చెప్పాలని నిలదీశారు. మూసీని ప్రక్షాళన చేస్తామని గతంలో కేసీఆర్ కూడా చెప్పారని, ఇప్పుడు మాత్రం బీఆర్ఎస్ వాళ్లు అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.హైడ్రా కూల్చివేతలపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందన్నారు. తప్పుడు ప్రచారం చేసేవారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని చెరువులకు పూర్వవైభవం తీసుకు వస్తామన్నారు. కేసీఆర్ కనిపించడం లేదని, ఆయన ఎక్కడ ఉన్నారో చెప్పాలని కేటీఆర్‌ను ప్రశ్నించారు.

## దుండిగల్ లోని గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమాన్ని సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి



- శ్రీ దత్త సభా మంటపాన్ని ప్రారంభించిన సీఎం

హైదరాబాద్,డెస్క్ ,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ లోని గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన శ్రీ దత్త సభా మంటపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

# వ్యక్తి గత జీవితాలను రాజకీయాల్లోకి లాగొద్దు

**మొదటిపేజీ తరువాయి** విమర్శించే ఆస్కారం ఇవ్వకూడదని రాసుకొచ్చారు. వ్యవస్థలో ఉన్న లోటుపాట్ల గురించి మాట్లాడాలని, తద్వారా సమాజానికి ఆదర్శంగా ఉండాలని హితవు పలికారు. మీరు చేసిన ఆరోపణ వల్ల కేటీఆర్ గారి అమ్మ, భార్య, బిడ్డ, చెల్లి బాధపడరా? వాళ్లు ఆడబిడ్డలు కారా? ఒక తోటి మహిళగా మీరు ఆలోచించారా? అని కొండా సురేఖను ఉద్దేశించి ప్రశ్నించారు. బాధ్యత గల పదవిలో ఉండి బాధ్యతారహితంగా మాట్లాడటం బాధాకరమన్నారు. కేటీఆర్ హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేశారని, సమంత, నాగచైతన్య విడిపోవడానికి కారణమయ్యారని కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో సబితా ఇంద్రారెడ్డి స్పందించారు.ఇదిలా ఉండగా, కొండా సురేఖ మీద సోషల్ మీడియా ట్రోల్స్‌ను కూడా సబితా ఇంద్రారెడ్డి తప్పుబట్టారు. తోటి మహిళగా కొండా సురేఖ బాధని తాను అర్థం చేసుకోగలనని, మహిళలను ఉద్దేశించి మాట్లాడుతున్నప్పుడు, సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నప్పుడు బాధ్యతగా ఉండాలని పోస్ట్ పెట్టారు.

# సమంత, నాగచైతన్య విడిపోవడానికి కేటీఆర్ కారణం

**మొదటిపేజీ తరువాయి** మండిపడ్డారు. వారికి డ్రగ్స్ అలవాటు చేశాక... వారి ఫోన్లను ట్యాప్ చేశారని అన్నారు. సమంత, నాగచైతన్య విడిపోవడానికి కూడా కేటీఆరే కారణమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈరోజు నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమంలో కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ కు తల్లి, అక్క, చెల్లెలు లేరా? అని సురేఖ ప్రశ్నించారు. తనపై బీఆర్ఎస్ వాళ్లు ట్రోలింగ్ చేస్తున్నప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని అడిగారు. మంత్రి సీతక్క, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మిపై అసభ్యకర పోస్టులు పెట్టినప్పుడు కూడా కేటీఆర్ మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక మనసున్న మనిషిగా ఈ అంశంపై హరీశ్ రావు స్పందించారని అన్నారు. బీఆర్ఎస్ లో తాను ఐదేళ్లు పని చేశానని... తన వ్యక్తిత్వం ఏమిటో ప్రతి ఒక్కరికీ తెలుసని సురేఖ అన్నారు. ప్రభుత్వం తప్పు చేస్తే నిలదీయాలని... అంతేకానీ, వ్యక్తిత్వాలను చంపే ప్రయత్నం చేయకూడదని చెప్పారు. బీఆర్ఎస్ లో రాజకీయ విలువలు దిగజారి పోయాయని దుయ్యబట్టారు. దుబాయ్ నుంచి నాలుగు సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా తనపై నీచమైన పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేశామని చెప్పారు.

# రాజకీయాల్లోకి మమ్మల్ని ఎందుకు లాగుతున్నారు?

**మొదటిపేజీ తరువాయి** స్పందించారు. సోషల్ మీడియా వేదికగా 'గౌరవనీయ మంత్రివర్యులు కొండా సురేఖ గారి వ్యాఖ్యలని తీవ్రంగా ఖండిస్తున్నాను. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలని, మీ ప్రత్యర్ధులని విమర్శించేందుకు వాడుకోకండి. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలని గౌరవించండి. బాధ్యత గలిగిన పదవి లో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవలిసిందిగా కోరుతున్నాను' అని కోరారు నాగార్జున.అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ మం త్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై హీరో అక్కినేని నాగార్జున స్పందించారు. కొండా సురేఖ వ్యాఖ్యల ను తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రకటిం చారు. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలను, మీ ప్రత్య ర్థుల్ని విమర్శించేందుకు వాడుకోకండి. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలను గౌరవించండి. బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకో వాల్సిందిగా కోరుతున్నాను అని నాగార్జున అన్నారు. ఈ వేదికగా ఆయన స్పందించారు. ఈ విషయమై నటుడు కూడా ఘాటుగా స్పందించారు.

# కొండా సురేఖను రెచ్చగొట్టి మీరే తన్నించుకున్నారు




**మొదటిపేజీ తరువాయి** పరిపూర్ణత చెందిన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకోవచ్చని సూచించారు. రాజకీయ పరిపూర్ణతలేని నాయకుడిగా మిగలవద్దని హితవు పలికారు. కొండా సురేఖకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేటీఆరే ముందు తప్పు చేశారన్నారు. కొండా సురేఖ విమర్శలు చేసే అవకాశాన్ని ఆయనే ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీపై కూడా కేటీఆర్ నిందలు వేయడం సరికాదన్నారు. 52 ఏళ్లు దేశాన్ని పాలించిన గాంధీ కుటుంబం గురించి ప్రజలకు బాగా తెలుసన్నారు. వాళ్ళ ఆస్తులు ప్రభుత్వ భవనాలేనని చెప్పారు. పనికి మాలిన మాటలు మాట్లాడితే ఖబడ్దార్ అని హెచ్చరించారు. రాహుల్ గాంధీపై అభాండాలు వేస్తే ఊరుకునేది లేదన్నారు.

# కొండా సురేఖ క్షమాపణ చెప్పాలి

## - హరీశ్ రావు

- కేటీఆర్‌పై సంచలన ఆరోపణలు చేసిన కొండా సురేఖ
- కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన మంత్రి
- మార్గరేట్ థాచర్ కోట్‌ను జతచేసిన హరీశ్ రావు



హైదరాబాద్,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) :మంత్రి కొండా సురేఖ బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. కేటీఆర్ పట్ల కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై హరీశ్ రావు స్పందించారు. ఆమె చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజకీయ వాదనల్లో పసలేకే వ్యక్తిగత దూషణలకు దిగుతారన్న మార్గరెట్ థాచర్ కోట్‌ను పోస్టుతో జతపరిచారు.కొండా సురేఖపై జరిగిన ట్రోలింగ్‌ను ఒక మహిళగా తాము ఖండించామని సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. కానీ బాధ్యతగల మంత్రిగా దిగజారి ఆమె మాట్లాడటం సరికాదన్నారు. సినిమా పరిశ్రమలో ఉన్న మహిళలపై చేసిన వ్యాఖ్యలు తీవ్రమైనవి అన్నారు. ఒక మహిళగా మరో మహిళను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. తనపై ఎవరో ట్రోల్ చేస్తే కేటీఆర్‌కు ఆపాదించడం, వ్యక్తిగతంగా దూషించడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమను కామెంట్ చేసిన విషయం కొండా సురేఖ మరిచారా? అని ప్రశ్నించారు.

# కొండా సురేఖపై తప్పుడు పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేశా



హైదరాబాద్,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : మంత్రి కొండా సురేఖపై తప్పుడు పోస్టులు పెట్టిన వారిపై దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు వెల్లడించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... తప్పుడు పోస్టులు పెట్టిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియాలో మహిళలపై వస్తున్న ట్రోలింగ్‌ను తిప్పికొడతామన్నారు.తప్పుడు పోస్టులు పెట్టిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలను అవమానించడం సరైన పద్ధతి కాదన్నారు. మంత్రిపై తప్పుడు పోస్టులు పెట్టిన వారు ఎంత పెద్దవారైనా శిక్షపడేలా చేస్తామన్నారు.హైడ్రా నిబంధనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. అఖిలపక్ష భేటీకి అన్ని పార్టీలను ఆహ్వానించాలన్నారు. హైడ్రాపై కొంతమంది అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో కూడా బుల్డోజర్‌లతో కూల్చిన విషయాన్ని మరిచినట్లున్నారని చురక అంటించారు.

# కొత్త రాజకీయ పార్టీని స్థాపించిన ప్రశాంత్ కిశోర్

- జన్ సురాజ్ పార్టీ పేరుతో కొత్త పార్టీని ఏర్పాటు చేసిన ప్రశాంత్ కిశోర్
- పార్టీ రెండేళ్లుగా క్రియాశీలకంగా ఉన్నట్లు వెల్లడి
- కొత్త పార్టీ నాయకత్వం తన చేతుల్లో లేదన్న ప్రశాంత్ కిశోర్



హైదరాబాద్,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. 'జన్ సురాజ్ పార్టీ' పేరుతో కొత్త పార్టీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ పార్టీ రెండేళ్లుగా క్రియాశీలకంగా ఉందని, ఎన్నికల సంఘం నుంచి ఆమోదం పొందినట్లు చెప్పారు. బీహార్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు వెల్లడించారు.కొత్త పార్టీని అధికారికంగా ప్రకటించామని, అయితే ఈ పార్టీ నాయకత్వం మాత్రం తన చేతుల్లో లేదన్నారు. రెండేళ్లుగా ఈ పార్టీ కోసం శ్రమించిన వారే నిర్ణయాలు తీసుకుంటారని స్పష్టం చేశారు. గత మూడు దశాబ్దాలుగా బీహార్ ప్రజలు ఆర్జేడీ లేదా జేడీయూ లేదా బీజేపీకి మాత్రమే ఓటు వేస్తున్నారని, ఇక ఈ సంప్రదాయం అంతం కావాలన్నారు. తమ పార్టీ రాజవంశానికి చెందినది ఏమీ కాదన్నారు. జన్ సూరజ్ పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిందని తెలిపారు.

# కొత్త పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ.. 5 కోట్ల మందికి లబ్ది



హైదరాబాద్,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ (బుధవారం) మరో ముఖ్యమైన పథకాన్ని ఆవిష్కరించారు.జార?ండ్‌లో 'ధరి ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్'ను ఆయన ప్రారంభించారు. ఏకంగా రూ.80 వేల కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించిన ఈ పథకం కింద 5 కోట్ల మంది ప్రజలు ప్రయోజనం పొందనున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ధరి ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్' కింద సుమారు 63 వేల గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, 5 కోట్లకు పైగామంది లబ్ధి పొందుతారని తెలిపారు." సుమారు రూ.80,000 కోట్ల నిధులతో ధరి ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్‌ను ప్రారంభించాను. సుమారు 63 వేల గిరిజన గ్రామాల అభివృద్ధిని కవర్ చేస్తుంది. సుమారు 5 కోట్ల మంది ప్రజలు ప్రయోజనం పొందుతారు. భగవాన్ బిర్సా ముండా పుట్టిన నేల నుంచి ఈ పథకం ప్రారంభం కావడం ఆనందంగా ఉంది" అని ప్రధాని మోదీ చెప్పారు. గిరిజన యువతకు చక్కటి విద్యావకాశాలు లభించినప్పుడే గిరిజన సమాజం అభివృద్ధి చెందుతుందని, అందుకే గిరిజన ప్రాంతాల్లో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. 40 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభం కానున్నాయని, ఇప్పటికే 25 స్కూల్స్‌కు శంకుస్థాపన జరిగిందని అన్నారు.ధరి ఆబాబ జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కాకుండా.. జార?ండ్‌లోని హజారీబాగ్‌లో మరో రూ.83,300 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కాగా 17 రోజుల వ్యవధిలో ప్రధాని మోదీ జార?ండ్‌లో పర్యటించడం ఇది రెండవసారి.ఇక జార?ండ్ అభివృద్ధి కార్యక్రమాలపై ఎక్స్ వేదికగా కూడా మోదీ స్పందించారు. "జార?ండ్ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వామిని అయ్యే అవకాశం ఇవాళ మరోసారి నాకు దక్కింది. కొన్ని రోజుల క్రితమే నేను జంషెడ్‌పూర్‌కు వచ్చాను. వందల కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాను. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద జార?ండ్‌లోని వేలాది మంది పేదలకు సొంత పక్కా ఇళ్లు లభించాయి. ఇక రోజుల వ్యవధిలోనే జార?ండ్‌లో రూ.80 వేల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరిగాయి. ఈ పథకాలు గిరిజన సమాజం సంక్షేమం, అభ్యున్నతికి సంబంధించినవి" అని ఎక్స్‌లో మోదీ పేర్కొన్నారు.

## 8 ఏళ్ల బాలికపై అత్యాచారం, హత్య.. దోషికి మరణశిక్ష విధించిన పోక్సో కోర్టు



ఒడిశా,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) :ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడి, ఆపై గొడ్డలితో నరికి చంపిన వ్యక్తిని దోషిగా నిర్ధారించిన పోక్సోకోర్టు అతడికి మరణశిక్ష విధించింది. ఒడిశాలోని సంబల్‌పూర్ జిల్లాలోని పోక్సో కోర్టు ఈ సంచలన తీర్పును వెలువరించింది. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం జిల్లాలోని జామన్‌కిరా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామానికి చెందిన బాలిక 25 మార్చి 2022లో సమీపంలోని పొలంలో ఆడుకునేందుకు వెళ్లింది.ఆమె ఒంటరిగా ఉండడాన్ని గమనించిన నిందితుడు ప్రశాంత బఘూర్ బాలికను బలవంతంగా దూరంగా తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం బాలికను గొడ్డలితో నరికి, ఆమె తల పట్టుకుని గ్రామానికి వచ్చాడు. బాలిక తండ్రి ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో మొత్తం 25 మంది సాక్షులను విచారించిన కోర్టు నిందితుడిని దోషిగా తేల్చింది. అతడికి లక్ష రూపాయల జరిమానా విధించడంతోపాటు ఉరిశిక్ష విధిస్తూ నిన్న తుది తీర్పు వెలువరించింది.

# సంగారెడ్డిలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ప్రాంగణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారి క్రాంతి వల్లూరు, జడ్పీసీఈఓ జానకి రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారతదేశానికి శాంతి, అహింస, సత్యం వంటి సూత్రాల ద్వారా మార్గదర్శనం ఇచ్చారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన నాయకత్వం దేశాన్ని గొప్ప మార్గంలో నడిపించిందన్నారు. గాంధీజీ అందించిన పాఠాలు నేటికీ మనకు ప్రేరణాత్మకంగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా గాంధీజీ ఆశయాలు, ఆలోచనలు మన జీవితాలలో నేటికీ ఎంతో ప్రాముఖ్యంసంతరించుకున్నాయి.నేటి యువతకు గాంధీజీ సిద్ధాంతాలను, ఆదర్శాలను పాటించాలనే సందేశాన్ని అందించారు. మహాత్మా గాంధీ ద్వారా వచ్చిన మార్పులు, ఆయన ఆశయాల ప్రాముఖ్యతను వివరించారు. గాంధీ చెప్పిన సత్యం, అహింస మార్గాలు మన సమాజాన్ని ఎలా సక్రమంగా నడిపించాలో చూపుతాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి లో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : మహాత్మా గాంధీ 155జయంతి పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని గంజిమైదాన్ లో ఉన్న గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసిన టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మిరవి, టిపిసిసి కార్యదర్శులు ఆంజనేయులు, తోపాజి అనంతకిషన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అశోక్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కూన సంతోష్, పట్టణ అధ్యక్షులు జార్జ్, కౌన్సిలర్లు వెంకటరాజు, తులసీరాం, నాగరాజు, కాంగ్రెస్ నాయకులు రవి, శ్రీనివాస్,తాహేర్, కుతుబ్,యాదగిరి, సతీష్ రెడ్డి,శ్రీశైలం,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనంత సాగర్ లో గాంధీ జయంతి వేడుకలు



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : కొండాపూర్ మండల అనంతసాగర్ గ్రామంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిచారు. ఈ వారు మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సహకారం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరం పనిచేయాలని సమాజ హితమే అభిమతంగా తమ జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు గాంధీ జీ అని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వహీద్ అన్నారు. బుధవారం కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ లో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నాయకులు గ్రామస్తులు పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు వహీద్,మాజీ ఎంపీటీసీ ప్రకాశం మాట్లాడుతూ మానవాళికి మానవత్వం నేర్పిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. గురు రాజ్, అనిల్ కుమార్, జైపాల్, బిజెపి నాయకులు వేమారెడ్డి, దామోదర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులు పట్టించుకోని ప్రభుత్వం




హత్నూర,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రోజూ ఏదో ఒక గ్రామంలో దలితులపై కులవివక్ష దాడులు దౌర్జన్యాలు అనునిత్యం పెరుగుతువుంటే రాష్ట్రప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్షం వహించడం సరే అండి కాదని దళితులపై ప్రభుత్వము కూడా ఒకరకంగా కులవివక్ష చూపిస్తుదని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గందగల్ల ప్రసాద్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు ఈసందర్భంగా ఆయన సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ మెదక్ జిల్లా కౌడిపల్లి మండల్ కుకుట్లపల్లి గ్రామములో దరిపల్లి బూమమ్మ అనే దళిత మహిళ కల్లు తీసుకురావడానికి గ్రామంలోని కల్లుదుకాణానికి వెళ్ళింది ఆమహిళ కల్లు తీసుకుని ఇంటికి వెళుతుండగా అదే గ్రమాంలోని బీసీ కులానికిచెందిన చింతల మల్లేశం దళిత మహిళను చూసి ఒసేయ్ ఐదువందల రూపాయల ఇస్త వాస్తవ అంటు నిచపదజలంతో అవహేళన చేస్తూ మాట్లాడడంతో ఆమహిళ తిరగబడి అతన్నిగట్టిగా ప్రశ్నిచాడంతో అతను పట్టలేని కోపంతో నన్నే ఎదురుప్రశ్నిస్తవే అంటు అతని చెప్పుతో దలితమహిళ విపుపై విపరితంగా కొట్టడంతో దెబ్బలు భరించలేక ఆమహిళ కెకలువేయడంతో అక్కడేవున్న దళిత యువకుడు ఎర్రోళ్ల పోచయ్య వెళ్లి అట్ల ఎందుకు కొడుతున్నావు అని అడుగగా కోపోగ్రతుడైన చింతల మల్లేశం ఊరికి దూరంగా వుండెమీరు నాకే ఎందురు చెప్తర అంటు అతన్ని కిందపడేసి తన్నడంతో ఆమహిళా యువకుడు ఇద్దరు భయభ్రాంతులకు గురై ఎస్సీ కాలానికి పరుగెత్తి వెళ్ళారు. ఆయన వారిని వదలకుండా వెంటపడి మరీ ఎస్సీ బస్తీకి వెళ్లి వీరికి ఎవ్వడు అడ్డంవచ్చిన చంపేస్తానంటూ రౌడీయిజం చూపిస్తూ దళితులను భయభ్రాంతులకు గురి చేసిన చింతల మల్లేశం పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి శతెల్లి శాంతి కుమార్, ఎం ఆర్ పీ ఎస్ నాయకులు డప్పు సత్యం, మాలమహానాడు మండల అధ్యక్షులు పలంచ రాజీవ్ గాంధీ,ఎం ఆర్ పీ ఎస్ నాయకులు తుమ్మల్ల సామెల్, తదితరులు పాల్గొన్నారు.

# పుల్కల్ లో పడకేసిన పారిశుద్ధ్యం

- ప్రబలుతున్న రోగాలు
- రోగాల బారిన పడుతున్న గ్రామస్తులు
- పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు





పుల్కల్,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : పేరుకే మండల కేంద్రం అయినప్పటికీ ఎక్కడ చూసినా మురికి కాలువలు నిండి దుర్వాసనను వెదజల్లుతున్నాయి గ్రామంలో పారిశుద్ధ్యం కొరవడి తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే వారు కరువయ్యారని గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని ప్రభుత్వ ఆదేశాలున్నప్పటికీ కానీ ఇక్కడి అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నా రూ. జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్నారు ఇష్టం ఉంటేనే మండల కేంద్రంలో అధికారుల పర్యటన లేదంటే అంతే సంగతి గ్రామ కార్యదర్శి పేరుకే గ్రామ సభ నిర్వహిస్తున్నారు కానీ గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని ఎవరైనా ప్రశ్నిస్తే తమకు సంబంధం లేదు ఇట్టి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని సమాధానం చెప్పడంతో ప్రజలు తీవ్రంగా మండిపడ్డారు హంగు ఆర్భాటంగా అభివృద్ధి ప్రణాళికలైతే తయారు చేస్తున్నారు తప్ప ఆచరణలో మాత్రం ఏ ఒక్క పని చేసి చూపడం లేదు గ్రామంలో మురికి కాలువలు నిండి వాటిపై దోమలు స్వేరవిహారం చేయడంతో దోమల కాటు వల్ల మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ లాంటి రోగాల బారిన పడుతున్నామని అట్టి రోగాలకు ఇక్కడున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అట్టి రోగాలకు కావలసిన మందులు లేక పోవడంతో రోగులు ప్రైవేటు ఆసుపత్రుల్లో వేల రూపాయలు ఖర్చు పెట్టుకొని చికిత్సలు చేయించుకుంటున్నామని పుల్కల్ గ్రామస్తులు అంటున్నారు ఇప్పటికైనా గ్రామ కార్యదర్శి స్పందించి గ్రామంలో ఉన్న మురికి కాలువలను శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు అంతేకాకుండాపుల్కల్ బస్ స్టాప్ దగ్గర మురికి కాలువ నిండి దానివల్ల దుర్వాసన రావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అట్టి మురికిని వెంటనే తొలగించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ప్రయాణికులు గ్రామస్తులు కోరుతున్నారు అంతేకాకుండా అనునిత్యం గ్రామంలో త్రాగునీటి సరఫరా జరుగుతుంది అట్టి త్రాగునీరు మురికి కాలువలు నిండిపోవడంతో త్రాగడానికి వదిలే నీరు పూర్తిగా కలుషితం అవ్వడమే కాకుండా అట్టి నీటిలో దుర్వాసన రావడంతో అట్టి నీరు త్రాగేందుకు గ్రామస్తులు జంకుతున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పుల్కల్ మండల అధికారులపై కఠిన చర్యలు తీసుకొని గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు లేనియెడల గ్రామస్తులమంతా ఏకమై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గ్రామస్తులు అన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



హత్నూర,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పరిధిలోని కాసాల గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గాంధీజీ కలలు అన్న గ్రామ స్వరాజ్యం సహకారం చేయడమే లక్ష్యంగా ప్రతి యువకుడు పనిచేయాలని పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడని భారత స్వాతంత్రం ఉద్యమాన్ని అహింసా పద్ధతిలో నడిపి స్వాతంత్ర ఫలాలను దేశ ప్రజలకు అందించిన మహా గొప్ప త్యాగశీలి అన్నారు.నేటి యువత మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బైసాని వెంకటేష్ గుప్తా, సురేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నవీన్, ప్రభు, నజీర్ అహ్మద్, కొట్టంల ఆంజనేయులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారానికి పాల్పడిన మానవ మృగాన్ని బహిరంగంగా ఉరి తీయాలి

- నిందితున్ని శిక్షించి బాధితులకు న్యాయం చేయాలి
- ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి
- ఉన్నవారికి ఒక న్యాయం పేదవారికి ఒక న్యాయమ



గజ్వేల్ రూరల్,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామంలో కడు పేద కుటుంబానికి చెందిన మైనర్ బాలికపై జరిగిన హత్యాచార ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బింగి స్వామి కురుమ గజ్వేల్ లో మీడియాతో మాట్లాడుతూ గురువన్నపేట గ్రామంలోని సామజికంగా అభివృద్ధికి నోచుకోని కురుమ గొర్ల కాపార్ల సామాజిక వర్గానికి చెందిన ఏడవ తరగతి చదువుతున్న,కడు పేద కుటుంబానికి చెందిన మైనర్ బాలిక పై షరీఫ్ అనే వ్యక్తి(20) అత్యాచారానికి పాల్పడటం మానవత్వం మంటగలిపే సంఘటన నిందితుని తక్షణమే ఉరితీయాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకూ కె ఆర్ పి ఎస్ పోరాడుతుందని హెచ్చరించారు. ప్రభుత్వాలు ఎంత కఠిన చట్టాలు తీసుకొచ్చిన ఇలాంటి మానవ మృగాలు ఎక్కడొక చోట ఇలాంటి ఘటన పాల్పడుతున్న అన్నారని ఇలాంటి మానవ మృగాలను వెంటనే ఉరితీయాలి బాధితుల పక్షాన ప్రభుత్వం నుండి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని గురువారం బాధితుల పక్షాన మనోధైర్యం ఇచ్చేందుకు ఎమ్మెల్సీ ఎగి మల్లేశం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం పటాన్చెరు కార్పొరేటర్ పుష్ప నగేష్ గురువన్నపేట బాధితులకు మనోధైర్యం చెప్పేందుకు వస్తున్నారాన్నారు.హర్యానా గవర్నర్ బండార్ దత్తాత్రేయ ఈ ఘటనపై స్పందించిన ప్రభుత్వ స్పందన కరువైందన్నారు. చట్టాలు ఉన్నవారికి ఒక విధంగా పేదవారికి ఒక విధంగా పనిచేస్తున్నాయని ఇది రాజ్యాంగం విరుద్ధమన్నారు. న్యాయం అందరికీ ఒకేలా ఉండాలని ప్రభుత్వం వెంటనే నిందిని శిక్షించి మహిళలకు రక్షణగా ఉంటుందని సందేశం ఇవ్వాలని కోరారు.

# సంగారెడ్డి లో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎస్పీ ఎ.సంజీవ రావ్



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు.ఎస్పీ ఎ.సంజీవ రావ్. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ..గుజరాత్ రాష్ట్రంలో ఓ సామాన్య మానవునిగా పుట్టిన మహాత్మ గాంధీజీ తెల్లదొరలను శాంతి, అహింస అనే ఆయుధాలతో తరిమి కొట్టేందుకు ఎన్నో పోరాటాలు చేశారని ఈ సమయంలో యావత్ భారతావని అంతా అతని శాంతియుత పోరాటానికి మద్దతు పలికిందని కోట్లాది మంది జనాలు ఆయన వెంట నడిచారన్నారు, అందువల్లనే ఆయన విశ్వం మొత్తానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తికి స్వాతంత్ర్యం రాకముందు ఎన్నో అవమానాలు ఎదురయ్యాయి. వాటన్నింటనీ అధిగమించి మహాత్ముడు ఓ వ్యక్తి నుండి మహాశక్తిలా మారాడు. బ్రిటీష్ వారు మన దేశం నుండి వెళ్లిపోయేందుకు సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, స్వదేశీ వంటి ఉద్యమాలు ఎన్నో చేశారు. భారత దేశం గర్వించదగిన మహనీయులలో మహాత్మా గాంధీ ఒకరు. భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు..యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందిని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుమన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

# 15లోగా జర్నలిస్టులందరి వివరాల సేకరణ

- సంగారెడ్డిలో దరఖాస్తు నమూనా ఆవిష్కరణ
- జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : అర్హులైన జర్నలిస్టు లందరికీ ఇంటి స్థలాలను మంజూరు చేయడమే లక్ష్యంగా వివరాలను సేకరిస్తున్నామని,దరఖాస్తు ఫారమ్‌ను ఈ నెల 15 లోపు సమర్పించాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టియుడబ్లుజే ఐ జెయు) సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి తెలిపారు. బుధవారం సంగారెడ్డి ఐబి లో అప్లికేషన్ ఫామ్ ను విడుదల చేశారు.ఈ వివరాలను రాష్ట్ర యూనియన్ కు అందజేస్తామని పేర్కొన్నారు. తమ సంఘం పోరాటం ఫలితంగా వేలాది మందికి ఇంతకు ముందు స్థలాలు వచ్చాయన్నారు. దశాబ్దాలుగా పని చేస్తున్నప్పటికీ ఇంకా అనేక మందికి రాలేదన్నారు. అందువల్ల అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వంతో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు విరాహత్ అలీ ఇతర ముఖ్య నేతలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు వారి కృషిలో భాగంగానే జిల్లావ్యాప్తంగా ఉన్న అర్హులైన వారందరూ వివరాలను ఈరోజు నుంచి సేకరిస్తున్నామని చెప్పారు ఏ ఒక్కరికి కూడా మిస్ కాకుండా అందరికీ న్యాయం జరిగే విధంగా తమ యూనియన్ పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్ర యూనియన్ ఉపాధ్యక్షుడు ఎమ్ ఎ కే పైసల్ సూచన మేరకు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి వివరాల సేకరణ ప్రారంభమైందని చెప్పారు. సంగారెడ్డి పట్టణం,మండలం, కంది మండల దరఖాస్తు ఫారంలను జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి కి,ప్రధాన కార్యదర్శి విష్ణు , స్టేట్ హౌస్ సైట్స్ కమిటీ సభ్యుడు అన్వర్, ఎలక్ట్రానిక్ మీడియా వైస్ ప్రెసిడెంట్ సిద్ధిఖ్ , శ్రీను , ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరిఫ్ లకు అందజేయాలన్నారు. పటాన్‌చెరు జర్నలిస్టులు దరఖాస్తు ఫారం లను యూనియన్ బాధ్యులకు అందజేయాలి. హత్నూర మండల జర్నలిస్టులు దరఖాస్తు ఫారం లను సంగారెడ్డిలో సమర్పించాలి.అందోల్, నారాయణఖేడ్, జహీరాబాద్ , సదాశివపేట జర్నలిస్టులు తమ దరఖాస్తు ఫారం లను ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, యూనియన్ జిల్లా ఆఫీస్ బేరర్‌లకు అందజేయాలని సూచించారు. ఈ నెలాఖరున హైద్రాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి ఆత్మీయ సమ్మేళనంలో ప్రతి జర్నలిస్టు పాల్గొనాలని కోరారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి జర్నలిస్టు కూడా వివరాలను నిర్ణీత గడువులోపు సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్ కృష్ణ, రాష్ట్ర హౌసింగ్ సైట్ కమిటీ సభ్యుడు అన్వర్, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ సిద్ధిఖ్, మసూద్ ఇంతియాజ్ ఖాన్, ఎండి శౌకత్ అలి . కమ్మరి పాండు,శ్రీను,మహమ్మద్ ఆరిఫ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

---

# అహింసతో భారతావనికి స్వేచ్ఛను ప్రసాదించిన మహానుభావుడు జాతిపిత

- ఎంపీడీవో శంకర్







హత్నూర,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతిపిత జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల తో ఘనంగా 155 వ జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో శంకర్ హాజరై మాట్లాడుతూ అహింస సిద్ధాంతమే ఆయుధంగా ఆంగ్లేయుల కబంధహస్తాల నుంచి భారత దేశ ప్రజలకు ద్వేచ్ఛను ప్రసాదించిన మహెూన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం అందించడం కోసం ఆహంస పద్ధతులు శాంతియుతంగా పోరాటం చేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించివచ్చని ప్రపంచానికి చాటి చెప్పిన మహా గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింస మార్గం భారతదేశానికి కాదు ప్రపంచానికి స్ఫూర్తినిచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామ యువకులు చార్ల సందీప్, మణిదీప్, నరేష్, మల్లేశం, దుర్గయ్య, నరసింహులు, రాములు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తాగి మరియు ఫోను మాట్లాడుతూ వాహనాలు నడపరాదు

- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి సిఐ ప్రవీణ్ రెడ్డి
- ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య
- పటాన్చెరు టౌన్ డిసిఎం డ్రైవర్ల సమావేశం





సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : పటాన్చెరు పట్టణ డీసీఎం డ్రైవర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పటాన్చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి హాజరై మాట్లాడారు, ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు మద్యం తాగి మరియు ఫోన్ మాట్లాడుకుంటూ డ్రైవింగ్ చేయరాదని ఆయన అన్నారు, అలా చేయడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని అనేకమంది జీవితాలు కోల్పోతున్నారని, అలాగేఅనేక కుటుంబాలు రోడ్డు పాలు అవుతున్నాయని అన్నారు. డ్రైవింగ్ చేసే వాళ్ళు ఎప్పుడు కూడా తమ కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారనే విషయాన్ని గమనంలో పెట్టుకోవాలని ఆయన అన్నారు. అలాగే వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ ను తప్పకుండా పాటించాలని, అలా పాటించినప్పుడే ప్రమాదాలను నివారించచ్చని ఆయన అన్నారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపకూడదని అన్నారు, అలాగే వాహనాల ఇన్సూరెన్సు ఇన్ టైం లో పూర్తి చేయాలని అన్నారు, ఇన్సూరెన్స్ గాని ఇతర ఫిట్నెస్ గాని అన్ని ఇన్ టైం లో చేయించుకుంటేనే అందరికీ మంచిధి అని ఆయన అన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు కే రాజయ్య మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు. రెండు ప్రభుత్వాలు ట్రాన్స్పోర్ట్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆయన అన్నారు, వెల్ ఫేర్ బోర్డు లేకపోవడం ద్వారా ప్రమాదాలు జరిగిన రవాణా రంగ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కుటుంబ పోషణ ఇబ్బంది అవుతుందని ఆయన అన్నారు. ఈఎస్ఐ,పిఎఫ్, పెన్షన్, ప్రమాద బీమా ఇటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలని అన్నారు. దేశ ఉత్పత్తిలో రవణ రంగం చాలా కీలకమైంది అని ఆయన అన్నారు. పార్కింగ్ స్థలల సమస్య లేకుండా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో సిఐటి నాయకులు వాయిదాలి పాండురంగారెడ్డి నాగేశ్వరరావు డీసెంట్ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి జనరల్ సెక్రెటరీ కృష్ణ తదితరులు మాట్లాడారు వీరందరూ మాట్లాడుతూ ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు సంఘం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు అందరూ ఐక్యంగా ఉండి సమస్యలపై పోరాడి హక్కులు సాధించుకోవాలని అన్నారు. అనంతరం యూనియన్ గుర్తింపు కార్డులను సీఐ ప్రవీణ్ రెడ్డి డ్రైవర్లకు అందజేయడం జరిగినది. ఈ సమావేశంలో ఎస్సై ఆసిఫ్, మరియు డిసిఎం యూనియన్ నాయకులు ఋషి, అతిక్, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు యూనియన్ జెండాను సిఐటియు సీనియర్ నాయకులు ఎండి వాజితల్లి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యత మహాబలమని ఆయన అన్నారు సంఘం ఉంటేనే ఏదైనా పరిష్కారం అవుతుందని అందరూ సంఘాలు పెట్టుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు కార్మికులందరూ సంఘటిత ఉండాలని కోరారు.

---

# కుల రహిత సమాజం కోసం పోరాటమే కెవిపిఎస్ లక్ష్యం

-కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్





సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కెవిపిఎస్ ) 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్లో కెవిపిఎస్ సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం, అంటరానితనం కులవివక్ష వ్యతిరేకంగా ఒక చారిత్రాకవసరంగా కెవిపిఎస్ 1998 అక్టోబర్ 2వ తేదీ నాడు ఏర్పడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కుల వివక్ష అంటరానితనంపై వందలాది గ్రామాల్లో వేలాది మంది కార్యకర్తలచే సర్వేలు అధ్యయనాలు నిర్వహించి సుమారు 128 రకాల కుల వివక్ష రూపాలను వెలికి తీసిందన్నారు .వందల సంఘాలను ఐక్యం చేసిందని చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ ఏర్పాటు కోసం దశలవారి పోరాటాలు నిర్వహించి జస్టిస్ పున్నయ్యా కమిషన్ సాధించిన ఘన చరిత్ర కెవిపిఎస్ కు ఉందన్నారు 2004 నుండి 2013 వరకు సుమారు 10 ఏండ్లు దళిత గిరిజనుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని చట్టం చేయాలని కెవిపిఎస్ అనేక సంఘాలను కలుపుకొని పోరాడి 2013లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధించిందన్నారు రాష్ట్రంలో దళితుల పైన జరిగిన దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రాజీలేని ఉద్యమాలు నిర్వహించి బాధితులకు బాసటగా నిలబడిందన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలుకై పోరాడుతున్నదని పేర్కొన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని, పరువు హత్యలను అరికట్టాలని ఉద్యమాలు నిర్వహించిందన్నారు. చర్మకారులు , డప్పు కళాకారుల సమస్యల సాధన కోసం ఉద్యమించిందన్నారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు దాటుతున్న నేటికీ గ్రామాల్లో, పట్టణాల్లో కుల వివక్ష విలయతాండమవుతుందని, వీటిని అరికట్టాల్సినటువంటి పోలీసులు, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ఇంకా దళితులపై దాడులు కొనసాగుతున్నాయని విమర్శించారు. అలాగే ప్రస్తుత ప్రభుత్వం దళితులకు ఇచ్చిన మాట ప్రకారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయాహస్తం క్రింద ప్రతి కుటుంబానికి 12లక్షల రూపాయలు ఇవ్వాలని కులాంతర వివాహాలు చేసుకున్న వారికీ పొత్సాహకం 10లక్షలు ఇవ్వాలని వారిలో అర్హత కల్గిన వారికీ ఉద్యోగ ఉపాధి అవకాశలు కల్పించలని సబ్ ప్లాన్ ద్వారా దళిత వాడల అభివృద్ధి కి నిధులు కేటాయించలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతి రావు పూలే సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల ఆశయ సాధన కోసం కుల రహిత సమాజం కోసం కెవిపిఎస్ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్ జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్ దాస్ జిల్లా కమిటీ సభ్యులు దత్తు మహేష్ ఎం యాదగిరి డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజ్ సీనియర్ పాత్రికేయులు కృష్ణ కెవిపిఎస్ నాయకులు సామాజిక ఉద్యమ నాయకులు శ్రీనివాస్ సుమన్ పవన్ నితిన్ శ్రీహరి ప్రేమ్ కుమార్ ఆనంద్ యాదగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో ఘనంగా మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు




సదాశివపేట,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేటలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ చింత గోపాల్, కమిషనర్ ఉమా,మున్సిపల్ కౌన్సిలర్‌లు, నాయకులు పట్టణంలోని బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ మహాత్ముని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు నడవాలన్నారు. శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇంద్రమోహన్ గౌడ్, చౌదరి ప్రకాష్, విద్యాసాగర్ రెడ్డి, నాయకులు శివరాజ్ పాటిల్,వీరేశం, చీల మల్లన్న, ముబీన్,అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

---

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



గుమ్మడిదల,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గుమ్మడిదల మండల కేంద్రంలోని బుధవారం అన్ని గ్రామాలలో ఆయన విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా తాజా మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ బ్రిటిష్ పాలకులపై చేసిన ఉప్పు సత్యాగ్రహం తో పాటు బ్రిటిష్ పాలకుల కబంధహస్తాల నుండి భారతదేశాన్ని సాధించుకోవడంలో తన పాత్ర ఎంతో అమోహమని కొనియాడారు కార్యక్రమంలో మండల అభివృద్ధి, రెవెన్యూ అధికారులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పంచాయతీ కార్యదర్శులు యువకులు సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

---

# బాధితులకు లక్ష రూపాయలు ఎల్ఓసి అందజేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



నర్సాపూర్,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : పేదల ఆరోగ్యానికి భరోసానిస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అన్నారు మేడ్చల్ సూరారం పట్టణానికి చెందిన జే.గోపాల్ తండ్రి రాములు కి ఆత్యవస చికిత్స నిమిత్తం ?1,00000/ఒక లక్ష రూపాయల ఎల్ఓసీ చెక్కును గోమారం తన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హన్మంత్ రెడ్డి ,రాంరెడ్డి ,సత్తి రెడ్డి,కుంట లక్ష్మణ్,బిక్షపతి రెడ్డి, నర్సింహా రెడ్డి, రాంకృష్ణా రెడ్డి,ముత్యం రెడ్డి,నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# డి ఎచ్ పి ఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నాగలగిద్ద గణపతి



సంగారెడ్డి జిల్లా,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : డి ఎచ్ పి ఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాగలగిద్ద గణపతి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా గణపతి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్నుకున్న నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు జిల్లాలో ఉన్న దళిత సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తానన్నారు ఏ సమస్య వచ్చినా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు జి హెచ్ పి ఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. ఈ జిల్లాలో జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటాలు మరిన్ని ఉధృతం చేస్తామని అన్నారు ఈ అవకాశం కల్పించిన జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

---

# భారత మాజీ ప్రధాని, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి 121వ, జయంతి వేడుకలు



సిద్దిపేట జిల్లా,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : భారత మాజీ ప్రధాని, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి 121వ, జయంతి వేడుకలు కోహెడ మండల కేంద్రంలో ప్రముఖ సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా సీతారామచంద్ర స్వామి వారి దేవాలయ ఆవరణలో ఉన్నా శాస్త్రి విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రవేట్ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ " జై జవాన్ – జై కిసాన్" నినదానికి ప్రాణం పోసిన ధీరుడు భారతదేశ స్వతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర దారుడు ఇండో – పాకిస్థాన్ యుద్ధ కాలంలో మన దేశాన్ని నడిపించిన రాజానీతజ్ఞుడు మొట్టమొదటి రైల్వే శాఖ మంత్రి గా, హెూమ్ మంత్రి గా సమర్ధ పాలనను అందించిన దేశ్యాదక్షుడు అంతటి రాజనీతి గల భారతదేశ 2వ, ప్రధాని నేడు జయంతి జరుపుకోవడం సంతోషంగా ఉంది. అ మహనీయునీ బాటలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. గత పదిహేను ఏళ్ళు గా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నా సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు ని తీగలకుంటపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పొన్నాల శంకర్, హుస్నాబాద్ నియోజకవర్గం ఎన్. ఎస్. ఐ అధ్యక్షులు సనత్ రెడ్డి లు అభినందించారు. ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు ముంజ సదానందం గౌడ్, పెరియాల సంతోష్ రావు, బాబయ్య, లింగచారి, మహిళా సంఘం నాయకులు మోతే మాధవి తదితరులు పాల్గొన్నారు.

---

# ఫార్మాసిటీని వ్యతిరేకిస్తూ.."రైతులకు మద్దతుగా నేడు హరీష్ రావు రాక



న్యాల్ కల్,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : ఫార్మసిటిని వ్యతిరేకిస్తూ రైతులకు మద్దతుగా మాజీ మంత్రి హరీష్ రావు రానున్నారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎం.రవీందర్ తెలిపారు. న్యాల్ కల్ మండలం,డప్పూర్,వడ్డీ,మల్గి గ్రామాల ఫార్మాసిటీ భూనిర్వాసితుల రైతులకు మద్దతుగా అక్టోబర్ 03, గురువారం ఉ:10గం: తాజా మాజీ మంత్రితో పాటు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే కే.మాణిక్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, శాసన మండలి సభ్యులు యాదవ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై.నరోత్తం, తదితరులు ఫార్మాసిటీ భూ నిర్వాసితులకు మద్దతు ఇచ్చేందుకు హాజరుకానున్నారు.

---

# అనాధవృద్దులకు దసరా కానుకలు

- బగిలీస్ ఫౌండేషన్ ఆద్వర్యంలో వృద్దులకు దుస్తుల పంపిణీ
- వృద్దులకు బాసటగా ఫౌండేషన్ కార్యక్రమం




నర్సాపూర్,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : వృద్ధాశ్రమంలో ఉంటూ కాలం వెల్లదీస్తున్న పండుటాకులకు బగిలీస్ ఫౌండేషన్ భరోసా కల్పించింది. కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ.. ఎవరు చెంత లేక ఆశ్రమంలో నివాసముంటున్న వృద్దులకు బగిలీస్ ఫౌండేషన్ దసరా కానుకలను అందజేసింది. నర్సాపూర్ లోని విజన్ వృద్ధాశ్రమంలో ఉన్న 50 మంది వృద్దులకు రానున్న దసరా పండుగను పురస్కరించుకుని కొత్త బట్టలను అందజేసింది. బగిలీస్ ఫౌండేషన్ ఫౌండర్ నర్సింగ్ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొత్త బట్టలు అందుకున్న వృద్దులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ సాగర్ మాట్లాడుతూ.. కుటుంభ సభ్యులతో కలిసి సంతోషంగా ఉండాల్సిన పెద్దవారు ఇలా ఎవరు తోడు లేకుండా వృద్ధాశ్రమంలో ఉంటు కాలం వెల్లదీస్తుండడంతో వారికి పండుగ వాతావరణంలోనైన బగిలీస్ ఫౌండేషన్ తోడుగా ఉందని కొంత భరోసా కల్పించేందుకు ప్రయత్నించామని తెలిపారు. సమాజ హితం.. సేవే అభిమతంగా బగిలీస్ ద్వారా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అడ్వైజర్ కవిత, సభ్యులు స్వాతి, లక్ష్మణ్, లింగన్న, పారాలీగల్ వాలంటీర్ లలిత, ఆశ్రమ నిర్వహకురాలు అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

---

# గాంధీ జయంతి ని పురస్కరించుకొని పారిశుధ్య కార్మికులకు సన్మానించిన ప్రభుత్వ ఉపాధ్యాయులు మల్లయ్య స్వామి దంపతులు



జహీరాబాద్,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : మొగుడంపల్లి మండల పరిధిలోని ధనసిరి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఎం. మల్లయ్య స్వామి గాంధీ జయంతి ని పురస్కరించుకొని గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఘనంగా సన్మానించారు,అనంతరం మల్లయ్య స్వామి మాట్లాడుతూ రోజు కోడి కువ్వక ముందే ఉదయాన్నే గ్రామంలోని ప్రతి వాడ, ప్రతి గల్లిని శుభ్రం చేస్తూ వారి సొంత పనులను కూడా పక్కన నెట్టి వృత్తినే ధ్యేయంగా జలుబు, జ్వరం అని తేడా లేకుండా గ్రామ బాగు కోసం కష్టపడుతున్న పారిశుధ్య కార్మికులను సన్మానించడం నా పూర్వ జన్మ సుకృతం అని అన్నారు.అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బంది మల్లయ్య స్వామి దంపతులు వారికి సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేసి ఉపాధ్యాయ దంపతులకు సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్, డి సి సి జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి, గ్రామ కార్యదర్శి నాగభూషణం, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, గ్రామస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

---

# బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి



కల్హేర్,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : కల్హేర్ మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన పద్మశాలి వీరేశం ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కల్హేర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్ మండల తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి బుధవారం వారి ఇంటికి వెళ్లి కొడుకు మల్లేశం కుమార్తెలను కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మనో ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తాజా మాజీ కోఆప్షన్ అలీ , బిఆర్ఎస్ మండల పార్టీ ప్రెసిడెంట్ రాంసింగ్ , రైతుబంధు అధ్యక్షులు చాకలి పేరయ్య , రామారావు , రమేష్ ,లక్ష్మణ్, చాకలి జర్నప్ప, వాళ్ల కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



జహీరాబాద్,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డిపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల ఇంటి స్థలాల రెగ్యులైజేషన్ కోసం ఏర్పాటుచేసిన ఎల్ ఆర్ ఎస్ పథకంపై అప్పటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇలాంటి రుసుము లేకుండా ఉచితంగా చేస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది...సాధ్యం కానీ అనేక ఉచిత వాగ్దానాలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను మరిచి ప్రజలను దోచుకోవడం దాచుకోవడం మాత్రమే కాంగ్రెస్ పార్టీ చేస్తుంది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి ,సీతక్క గతంలో అనేక సమావేశాలలో ఎల్ ఆర్ ఎస్ ఉచితంగా చేస్తామని హామీ ఇచ్చారు అని అన్నారు... మీది నిజంగా ప్రజాపాలనీ అయితే ప్రజలకు మీరు ఇచ్చిన మాట ప్రకారం ఎల్ ఆర్ ఎస్ ఉచితంగా చేయాలి అని డిమాండ్ చేశారు..ఎల్ ఆర్ ఎస్ ను ఉచితంగా చేసే వరకు బీ ఆర్ ఎస్ పార్టీ ప్రజల పక్షాన ఉండి పోరాడుతుంది అని తెలియజేశారు.. జహీరాబాద్ మున్సిపాలిటీ మరియు విలీన గ్రామాల పరిధిలో సుమారు పదివేల మంది పేద మధ్యతరగతి వారు ఈ పథకంలో నమోదు చేసుకున్నారని అన్నారు..ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు నామారవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్,ఎస్ సి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు శివప్ప, నాయకులు జాకీర్, టేక్మాల్ గణేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

---

# మీర్ఖాన్ పేట ఘనంగా మహాత్మా గాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



కల్హేర్,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : కల్హేర్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి మాజీ భారత ప్రధాని జయంతిల సందర్భంగా మీర్ఖాన్ పేట గ్రామ పంచాయతీ వద్ద లాల్ బహదూర్ శాస్త్రి ఫోటో కి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్ రెడ్డి అంగన్వాడీ టీచర్ శ్యామల గ్రామ నాయకుల ఆధ్వర్యంలో పూలదండ వేసి నివాళులర్పించి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కారంగుల సీమన్ మాట్లాడుతూ యువత మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.భారత దేశానికి స్వతంత్రం రావడానికి గాంధీజీ శాస్త్రి ల త్యాగాలను సేవలను గుర్తు చేసినారు. మనమందరం వారి బాటలో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ పంచాయతీ కార్యదర్శి రాకేష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. గడిచిన కాలాన్నికి గ్రామపంచాయతీ చేసిన అభివృద్ధి పనులు గ్రామ పంచాయత్ సెక్రెటరీ వివరించారు. ఈజీఎస్ చేసిన పనులు సీమాన్, కుమ్మరి ప్రవీణ్ విరించరు. రాబోవు సంవత్సరానికి చేయబోవు అభివృద్ధి పనుల కోసం పాల్గొన్న ప్రజల నుంచి సలహాలు స్వీకరించరు. అనంతరం శ్రమదానం కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శివరాంపల్లి రాజు, మాజీ ఎంపిటిసి ప్రస్తుత డీలర్ కారంగుల మాణిక్యం, బేగారి ఆనందం, యువ నాయకులు కారంగుల సీమోన్, కూలి వెంకయ్య మాజీ వార్డ్ మెంబర్ ఎస్పాల్, కొట్టే వీరప్ప, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

---

# వశిష్ట డిగ్రీ కళాశాల ఆవరణలో వశిష్ట బతుకమ్మ సంబురాలు









జహీరాబాద్,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : జహీరాబాద్ నియోజకవర్గ ము స్థానిక జహీరాబాద్ పట్టణంలో వశిష్ట డిగ్రీ కళాశాల ఆవరణలో వశిష్ట బతుకమ్మ సంబురాలను జరిపారు.గత కొన్ని సంవత్సరాలుగా కళాశాలలో విజయదశమి పర్వదినానికి ముందు తెలంగాణలో ప్రకృతి పండుగ అయిన బతుకమ్మ పండుగను జరుపుకుంటారు.బతుకమ్మ పండుగ అంటే ప్రకృతిలో నుండి రంగు రంగు ల పువ్వులను అడవిలో నుండి సేకరించి గ్రామంలో అదేవిదంగా తెలంగాణ ప్రతి పట్టణంలో నిష్ఠ గా జరుపుకుంటారు.ప్రకృతి ని ఆదరించే పద్ధతి (అమ్మవారి రూపం) గా ప్రతి ఆడపడుచు ఆడి పాడి జరుపుకుంటుటారు.తెలంగాణలో దాదాపు 1000 సంవత్సరాలుగా ఎంతో భక్తీ శ్రద్ధలతో జరుపుకుంటారు.బతుకమ్మ ను వాగులో లేదా పారె నీటిలోన నిమజ్జనం చేసి,పోయిరా తల్లి అంటూ మనసుల్లో స్మరించుకుంటు సాగనంపుతారు.బతుకమ్మ అంటేనే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు అయింది.తెలంగాణ రాష్ట్రం పండుగ అయ్యింది.వశిష్ట డిగ్రీ కళాశాలో కూడా ప్రతి సంవత్సరం బతుకమ్మ పోటీలు నిర్వహించి మొదటి,రెండవ,మూడవ బహుమతు లు యాజమాన్యం ఇస్తారు.ఈ కార్యక్రమంలో జ్యోగిపేట ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ రత్నరాణి ,వశిష్ట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.సిద్దారెడ్డి,శేఖర్ రెడ్డి, ఆంజనేయులు, డా.పెద్దగొల్ల నారాయణ , వంశీ కృష్ణ,కళాశాల ఉపన్యాసాకులు,మారుతీ రావు పాటిల్, అమర్నాథ్ ,శంకర్ రావు,శశికాంత్, సంగన్న,సంజీవ్ రావు,లత,భార్గవి,శ్రావ్య ,ఫహీం ,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం లో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి



జహీరాబాద్,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్ ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్ మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి మాజీ ఎంపిటిసి శివానంద శ్రీపతి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిద్ధారెడ్డి వార్డు సభ్యులు విట్టల్ సీఏ నర్సారెడ్డి ఆశ వర్కర్లు జగదేవి శివ లీల ఫీల్డ్ అసిస్టెంట్ అంబిక రేషన్ డీలర్ బీమ్ రావు గ్రామ పెద్దలు మారుతి విట్టల్ రమేష్ గౌడ్ యువజన నాయకులు పండరి మల్లప్ప శంకర్ దత్తు మారుతీ సునీల్ నగేష్ సందీప్ తదితరులు పాల్గొన్నారు

---

# మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బీజేపీ ఎంపీ రఘునందన్ రావ్










సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి గారి ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ గంజి మైదాన్ లో గల గాంధీ విగ్రహానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మరియు జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ మరియు జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. రఘునందన్ రావు మాట్లాడుతూ గాంధీ జయంతి పురస్కరించుకుని పట్టణంలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కనబడుతుందని పట్టణ వాసులందరూ ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా నిషేధించుకోవాలని వార్డులను శుభ్రంగా ఉంచుకుంటూ చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ పడకుండా స్వచ్ఛతను పాటించాలని మనం ముందుగా పాటిస్తూ మహిళలందరూ ప్లాస్టిక్ మహమ్మారిని అరికట్టాలని విజ్ఞప్తి చేయడం జరిగింది ఇతరులకు స్వచ్ఛత గురించి తెలుపుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి స్వచ్ఛ భారత్ నిర్మాణాన్ని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధాని పిలుపుమేరకు దేశంలో గల చెత్తను తొలగిస్తున్నామని గత 11 సంవత్సరాలు దేశంలో ప్రజల భాగస్వామ్యం జరిగింద అని సంవత్సరాలుగా నరేంద్ర మోడీ కొంతమంది రాజకీయ నాయకుల బుర్రల్లో కల చెత్తను కూడా తొలగించడం జరిగిందని హైడ్రాకు సంబంధించి ప్రజల్లో భిన్నాభిప్రాయాలు రావడం సందర్భంలో ఒక అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారిని డిమాండ్ చేయడం జరిగింది హైడ్రా యొక్క విధివిధానాలు ఏంటో ప్రజలకు తెలియజేయాలని నీటి వనరుల కోసం ప్రభుత్వ భూముల కోసం భాగ్యనగరం గతంలో మరియు భవిష్యత్తులో ఎలా ఉంటుందో వివరించాలని మల్లన్న సాగర మూసి అంటూ కాంగ్రెస్ టిఆర్ఎస్ ఒకరి పైన ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టించుకోదని ఒక ఆడబిడ్డను అవమాన పరుస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని వారి పైన సైబరాబాద్ కమిషనర్ గారికి కంప్లీట్ ఇస్తామన్నారు. మరియు బీబీ పాటిల్ గారు మాట్లాడుతూ మోడీ గారి స్వచ్ భారత్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ పాటించాలని భవిష్యత్తులో ప్లాస్టిక్ రహిత భారతదేశ నిర్మాణం కోసం స్వచ్ఛభారత్ నిర్మాణం కోసం ప్రజలందరూ కట్టు కలిసి కృషి చేయాలన్నారు మరియు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి సూచన మేరకు అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకొని సేవా కార్యక్రమంలో భాగంగా ఈరోజు రోడ్లను శుభ్రం చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు స్వచ్ఛతను పాటించాలని ఆమె కోరడం జరిగింది అనంతరం వాణిజ్యసముదాలకు వెళుతూ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేయడం జరిగింది అనంతరం గాంధీ జయంతిని పురస్కరించుకొని ఖాది క్లాత్ ను కొనుగోలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి పోచారం రాములు డాక్టర్ రాజు గౌడ్ కౌన్సిలర్లు మందుల నాగరాజ్ కసిని వాసు రమేష్ మాణిక్ రావు రాజేశ్వరరావు దేశ్పాండే జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్ ద్వారకా రవి కోవూరు సంగమేశ్వర్ జగన్ వేణుమాధవ్ తులసి రెడ్డి నరేన్ పాండే శ్రీనివాస్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మల్లేశం మురళీధర్ రెడ్డి బసవరాజ్ పటేల్ బుర్ర ప్రవీణ్ యాదవ్ సాయి రెడ్డి రాము రవిశంకర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

---

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



నారాయణ ఖేడ్,అక్టోబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : నిజాంపేట్ మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన జింకల బాలవ్వ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 28,500 రూపాయల చెక్కు ను లబ్ధిదారునికి అందజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు వారితోపాటు తాజా మాజీ సర్పంచ్ నవాబ్ పటేల్, తాజా మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జగదీశ్వర చారి, నాయకులు అశోక్, శేఖర్, పుట్టి కాశయ్య, కుర్మా పోచయ్య, మాద్గి గోపాల్,కుర్మా లింగయ్య, అంబాదాసు రెడ్డి, భూమయ్య, దుర్గయ్య, సాయిరాం, నారాయణ, ప్రశాంత్ సాగర్, మహేందర్ గౌడ్, ప్రమోద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793822 Mail id:methukuseemanews@gmail.com